# చరిత్ర చెప్పని ప్రేమకథ



అది 19వ శతాబ్దపు మధ్యభాగం.

భారతదేశంలోని హైదరాబాద్ రాష్ట్రం స్వదేశీ సంస్థానంగా వుండింది. ఆ రోజుల్లో దీనిని నిజాం రాజ్యం అనేవారు. నిజాం నవాబు పేరుకి స్వతంత్ర ప్రభువే అయినా, నిజానికి రక్షణ విషయంలో బ్రిటిష్‌వారి మీద ఆధారపడి వుండేవాడు. వాస్తవానికి నిజాం సంస్థానానికి బయటినుంచి దురాక్రమణ ప్రమాదం అనేది లేనేలేదు. అయినప్పటికీ తమ నీడని చూసి తామే భయపడే నిజాం పాలకులు బ్రిటిష్‌వారితో రక్షణ ఒప్పందాలు చేసుకుంటుండేవారు. వీటిలో భాగంగానే గోల్కొండ సామ్రాజ్యంలోని కోస్తా జిల్లాలైన ఉత్తర సర్కారులను బ్రిటిష్‌వారి పరం చేయడం జరిగింది. అటు తర్వాత దత్త మండలం (బళ్ళారి జిల్లాతో కూడిన రాయలసీమ) వారికి ధారాదత్తం అయిపోయింది. అంతటితో సువిశాలమైన గోల్కొండ సామ్రాజ్యం నిజాం రాష్ట్రంగా కుంచించుకుపోయింది.

నిజాం ప్రభువులు తమ రాష్ట్రంలో బ్రిటిష్‌వారికి స్థావరం ఏర్పరచారు. ఈ వ్యవహారాలు చూసేందుకు హైదరాబాద్‌లో ఒక బ్రిటిష్ రెసిడెంట్ వుండేవాడు. ఈనాడు ఉమెన్స్ కాలేజీ వున్న భవన ప్రాంగణం ఆ రోజుల్లో బ్రిటిష్ రెసిడెన్స్. ఆ ప్రాంతాన్ని "రెసిడెన్స్ కోఠీ" అని పిలిచేవారు. మొన్న మొన్నటివరకూ కూడా అక్కడ వున్న పోస్టాఫీస్‌కు "రెసిడెన్స్ పోస్టాఫీస్" అన్న పేరే వుండేది. తర్వాత దానిని "పుత్లీ బౌలీ"అని మార్చారు. ఆ ప్రాంతాన్ని ఇప్పటికీ 'కోఠీ' అనే అంటారు. ఇది నగరానికి కేంద్ర స్థానం. బ్రిటిష్ రెసిడెంట్ రెసిడెన్సీలోని ప్రధాన భవనంలో నివసించేవాడు. ఇందులో ఇప్పుడు ఉమెన్స్ కాలేజి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులు వున్నాయి.

నిజాం నవాబుకు సహాయంగా వుండేందుకు మద్రాసులోని బ్రిటిష్ రెజిమెంట్ నుంచి సైన్యాన్ని తెచ్చి సికింద్రాబాద్‌లో వుంచేవారు. "లష్కర్"అంటే సైన్యం. అందుకే ఆ రోజుల్లో సికింద్రాబాద్‌ను "లష్కర్" అనేవారు. మద్రాసునుంచి సైన్యం దిగుమతి అవుతుండిన కారణాన వారి కుటుంబాలు ఎన్నో ఈ కంటోన్మెంట్ ఏరియాలోని తిరుమలగిరి, బొలారం ప్రాంతాలలో స్థిరపడ్డాయి. అందుకే ఇప్పటికీ అక్కడ గణనీయమైన సంఖ్యలో తమిళ జనాభా కనిపిస్తుంటుంది.

19వ శతాబ్దం మధ్యభాగంలో మీర్ మహబూబ్ అలీఖాన్ నిజాం నవాబుగా వుండేవాడు. ఆయన మంచి నవాబు అని పేరుపొందాడు. ఆయన పేరుతోనే పాలమూరు పట్టణం "మహబూబ్‌నగర్" అయింది. ఆయనకి మత దురభిమానం లేదనీ, ప్రజలనందర్నీ కన్న బిడ్డల వలె చూసుకునేవాడనీ ప్రతీతి. ఇందుకు తార్కాణంగా కొన్ని చారిత్రక సత్యాలు ప్రచారంలో వున్నాయి. ఒకసారి మూసీ నదికి బ్రహ్మాండంగా వరదలు వచ్చి ప్రజలు ఎన్నో ఇక్కట్లకు గురిఅయ్యారట. అది చూసి తల్లడిల్లిపోయిన నవాబు సహాయక చర్యలు చేపట్టడంతో పాటు మసీదులలో ప్రార్థనలు, దేవాలయాలలో పూజలు, అభిషేకాలూ చేయించాడట. ఇది కాక పండితుల సూచన మేరకు ఆయన స్వయంగా మూడు రోజులు ఉపవాసం వుండి, తడిబట్టలు కట్టుకొని స్వయంగా కుండలతో నీళ్ళు తెచ్చి శివలింగాభిషేకాలు చేశాడట. మహమ్మదీయ మతానికి విగ్రహారాధన నిషిద్ధం. వారెవరూ హైందవ పద్ధతిలో దేవుని ఆరాధించరు. అయినా కూడా మహబూబ్ అలీఖాన్ తన ప్రజల క్షేమం కోసం తన మతవిరుద్ధమైన పనిని కూడా చేశాడు. అంతటి ఉన్నత వ్యక్తిత్వం గలవాడు ఆయన.

అదేకాలంలో బ్రిటిష్ రెసిడెంట్‌గా కిర్క్ ప్యాట్రిక్ అనే ఆంగ్లేయుడుండేవాడు. సాధారణంగా ఆ రోజుల్లో బ్రిటిష్‌వారు తాము తెల్లవారమనీ, పాలకులమనీ గర్వపడుతూ భారతీయుల్ని నల్లవారనీ, పాలితులనీ చులకనగా చూసేవారు. ఈ అంతరంవల్ల వారు గిరి గీసుకుని అందులోనుంచి బయటకు వచ్చేవారు కాదు. ప్రజలతో



సన్నిహిత సంబంధాలు పెట్టుకొనేవారు కాదు. వారితో ప్రతిదీ వ్యవహార సరళిలోనే వుండేది. అయితే కిర్క్‌ప్యాట్రిక్ ఇందుకు పూర్తిగా భిన్నంగా వుండేవాడు. వచ్చిన కొద్దికాలంలోనే స్థానికంగా చలామణిలో వుండిన ఉర్దూ భాషను బాగా నేర్చుకున్నాడు. ఊళ్ళో జరిగే ఉత్సవాలు, వేడుకలూ చూడడానికి వెళ్తుండేవాడు. సామాన్య ప్రజలతో కలిసి సరదాగా ముచ్చటిస్తుండేవాడు.

మొహరం పండగ వచ్చింది.

హైదరాబాద్ నగరంలోని పాత బస్తీలో షియా ముస్లిములు చాలామంది వున్నారు. వారికీ, సున్నీ ముస్లిములకీ మత సాంప్రదాయాల విషయంలో సరి పడదు. వారి మసీదులు వేరు. వీరి మసీదులు వేరు. ఇరువురి మధ్య వివాహ సంబంధాలుండవు. షియాలు మొహరం రోజుల్లో నల్ల బట్టలు వేసుకుని, పంజాలలో పీర్లను నిలబెట్టి సంతాప దినాలు పాటిస్తారు. పండగ రోజున కొన్ని చోట్ల నిప్పులు తొక్కుతారు కూడా. సున్నీలు సంతాపం పాటిస్తారు కాని ఈ హడావుడేం చేయరు.

హైదరాబాద్‌లో చార్మినార్‌కి దక్షిణం వైపు యాకూత్‌పురా అని ఒక బస్తీ వుంది. అక్కడ షేక్ ఫైజ్ కమాన్ అని ఒక ప్రసిద్ధ ఆర్చి వుంది. దాని కింద నుంచి పోయే సందులో కొంత దూరం పోతే ఒక ఇరుకు సందు వస్తుంది. అక్కడ ''బీబీకా అలం'' అని పీర్ల పంజా పెట్టే ప్రాంతం వుంది. అక్కడ వుండేవి పీర్లన్నిటిలోకి ముఖ్యమైన పీర్లన్నమాట. మొహరం రోజున అక్కడి నుంచి పీర్ల ఊరేగింపు బయలుదేరుతుంది. ఈ ప్రధానమైన ఊరేగింపు అక్కడినుంచి యాకూత్‌పురా, చార్‌మినార్ దానికి దగ్గరున్న గుల్జార్ హౌజ్, దారుత్‌షిఫా, సుల్తాన్‌పురాలమీదుగా చాదర్ ఘాట్ చేరుతుంది. మిగిలిన చోట్ల నుంచి బయలుదేరిన చిన్న చిన్న పీర్ల ఊరేగింపులు ఈ ప్రధానమైన ఊరేగింపులో కలుస్తాయి. చాదర్‌ఘాట్ చేరాక అక్కడ మూసీ నదిలో పీర్లని ముంచి తిరగి తీసుకుపోతారు.

పీర్ల పండగకీ, మన వినాయకచవితి ఉత్సవాలకీ చాలా పోలికలున్నాయి. అనేకచోట్ల వినాయక విగ్రహాన్ని నెలకొల్పినట్లుగానే ఎన్నో చోట్ల పీర్లను పెడ్తారు. చివరి రోజున వినాయక విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేస్తే పీర్లని నీటిలో ముంచి తీసుకువెళ్తారు. అయితే వినాయక చవితి సంతోషంతో జరుపుకునే పండగ అయితే, మొహరం సంతాపంతో జరుపుకునేది.

షియా ముస్లిములలోని సాంప్రదాయపరులు తమ సంతాపాన్ని చాలా విచిత్రంగా వ్యక్తం చేస్తారు. ఊరేగింపు ముందు లయబద్ధంగా గుండెలు బాదుకుంటూ ఏడుస్తూ నడుస్తారు. కొందరు కత్తులతో, చాకులతో వంటికి గాయాలు చేసుకుని రక్తతర్పణం గావించుకుంటారు. మరికొందరు ఇనుప గొలుసులతో బాదుకొంటారు. చొక్కాలు, బనీన్లు లేకుండా ఈ విధంగా గాయాలు చేసుకుంటూ రోదిస్తూ నడుస్తారు. ఇంకా కొందరు పసిపిల్లల్ని కూడా బీబీకా అలం దగ్గరికి తీసుకువచ్చి వారి వంటిని కత్తితో గాట్లు పెట్టి రక్తం చిమ్మిస్తారు. ఆ విధంగా చేస్తే వారి జీవితం బాగుంటుందని నమ్మిక. పసిపిల్లలు కూడా రక్తతర్పణం చేశారన్న తృప్తి.

బీబీకా అలం దగ్గర నుంచి ప్రధాన ఊరేగింపు బయలుదేరింది. ముందుగా ఒక పెద్ద ఏనుగు- దానిమీద అంబారీ. ఆ అంబారీలో ''అలం''ను వుంచారు. ఇది లోహంతో చేసిన అరచెయ్యి. దీనిముందు మౌల్వీ కూర్చుని వుంటాడు. ఈ అలంకి అనేకమంది ముస్లిములూ, హిందువులూ కూడా మొక్కులు మొక్కుకుంటారు. ఊరేగింపు ఇంటిముందుకు వచ్చినపుడు ఈ మన్నత్‌లను (మొక్కుబడులను) మౌల్వీకి అందజేస్తారు. మౌల్వీ దానిని స్వీకరించి తిరిగి ఒక గుడ్డని ఇస్తాడు. ఇది మన దేవాలయాలలో ఇచ్చే శేష వస్త్రం లాంటిది. దానిని కలిగి వుంటే శుభం కలుగుతుందని నమ్మకం. మన్నత్‌లలో వుండవలసిన వాటిని పొట్లాలుగా కట్టి అమ్ముతారు. మొక్కుకున్నవారు వీటిని కొనుక్కొని సమర్పించుకుంటారు.

ఊరేగింపు చార్మినార్ వైపు వస్తోంది. ఆ దారిలో రోడ్డుకి రెండు వైపులా ఐదారు దేవిడీలున్నాయి. వాటినన్నిటిలో చందూలాల్ దేవిడి చాలా పెద్దది. ఆయన, నవాబు కొలువులో పెద్ద ఉద్యోగం చేసి కన్నుమూశారు. ఆ దేవిడీ ఘనంగా, సౌకర్యంగా వుండే కారణంగా మొహరం ఊరేగింపు చూడాలనుకునే ప్రముఖులను అక్కడ విడిదిచేస్తారు. ఆ దేవిడీ ఎదురుగా మరో దేవిడీ వుంది. అది ఒక మాజీ జాగీర్దార్ గారిది.

కర్క్‌ప్యాట్రిక్ మొహరం ఊరేగింపు చూడాలనుకున్నాడు. ఆయన ప్రముఖులలో ప్రముఖుడు కావడం చేత, చందూలాల్ దేవిడీకి సాదరంగా తీసుకువచ్చారు.

కె.ఆర్.కె. మోహన్

అక్కడ వరండాలో నించుని వస్తున్న ఊరేగింపును చూడసాగాడు.

అప్రయత్నంగా ఎదుటి దేవిడీ వైపు చూశాడు కర్క్ ప్యాట్రిక్.

అక్కడ వరండాలో నుంచుని నల్లని దుస్తులలో తెల్లని దేహకాంతితో మెరిసిపోతున్న ఒక యువతి కనిపించింది. ఆమెకి పద్దెనిమిది, ఇరవై ఏళ్ళుండవచ్చు. ఆమె తల త్రిప్పుతుంటే కారుచీకట్లు కమ్ముకున్న రాత్రి మెరుపు మెరిసినట్లనిపిస్తోంది. ఆమె కళ్ళు కదులుతుంటే నీటిలో ఎగురుతున్న చేపలులా అనిపిస్తోంది. ఆ అసమాన సౌందర్యవతి వంక చూస్తూ స్థాణువులా వుండిపోయాడు ప్యాట్రిక్.

ఆమె కూడా అతనివంక చూసింది. అతను తననే చూస్తుండడం గమనించింది. వెంటనే తలమీద వున్న నల్లని ముసుగును ముఖం మీదకి లాక్కుంది. అది చూసి తన దృష్టిని తిరిగి ఊరేగింపు వైపు మరల్చాడు కర్క్ ప్యాట్రిక్. ఆమెను చూస్తుంటే "చౌద్వీన్‌కా చాంద్" (పున్నమి చందమామ) అనిపించిందతనికి. యాంత్రికంగా అతను ఊరేగింపు వస్తున్నవైపే చూడసాగాడు కాని అతని మనసు అతని అధీనంలో లేదు. మాటి మాటికీ అప్రయత్నంగా తల ఎదురింటివైపే తిరుగుతూ దృక్కులు ఆమెమీదనే నిలిచిపోతున్నాయి. తాను



చూసిన ప్పుడల్లా ఆమె కూడా తన వంకే చూస్తున్నట్టు పర్దా లోంచి స్పష్టంగా తెలుస్తూనే వుంది. సభ్యత కూడా మరిచిపోయి ఆమె వంకే పదే పదే చూడసాగాడు.

ఊరేగింపు బాగా సమీపించింది.

నలభైయాభైమంది ఇరాన్ యువకులు ముందుగా వచ్చారు, వంటిమీద చొక్కాలు, బనియన్లు వంటి వేవీ లేవు. కొందరు ఠపా ఠపా గుండెల మీద కొట్టుకొంటు న్నారు. ఆ దెబ్బలకి, అసలే ఎర్రని శరీరాలైన వారి రొమ్ము భాగం మరింత ఎర్రగా కమిలిపోయింది. రక్తం చిమ్మకుండా కనిపిస్తోంది. మరికొందరు ఇనుప గొలుసులతో కొట్టుకొంటున్నారు. ఇంకొందరు మధ్య మధ్య కత్తులతో గాయాలు చేసుకొని గుండెలు బాదు కుంటున్నారు. వారి వెనక స్థానికులైన షియా పురుషులు ఇదే విధంగా గుండెలు బాదుకుంటూ వడుస్తున్నారు.

తర్వాత అలం వున్న ఏనుగువచ్చింది. చందూలాల్ దేవిడీ ముందు దానిని ఆపారు. చందూలాల్ కుటుంబానికి, అలంకి మన్నత్ ఇయ్యడం ఆనవాయితీ. కర్ర చివర్న మన్నత్ కట్టి మేడ వసారాలోంచి మౌల్వీకి అందజేశారు. దానిని ఆయన అలం దగ్గరవుంచి తిరిగి ఒక గుడ్డ తీసి ఇచ్చాడు.

ఆటు తర్వాత ఏనుగును ఎదుటి దేవిడీ వైపు మళ్ళించారు. ఆ దేవిడీలోని మహమ్మదీయులు కూడా మన్నత్ అందించారు.

అందరిదృష్టి మన్నత్ మీద వుండడంతో ధైర్యంగా ఆ యువతి వంక చూశాడు కర్క్ ప్యాట్రిక్. ఆమె కూడా అతని వంకే చూడసాగింది. మధ్య మధ్య ముఖం తుడుచుకోడానికన్నట్లు ముసుగు తొలగించి, ముఖం తుడుచుకొని మళ్ళీ ముసుగు వేసుకోసాగింది. ఆమె




అలా చూస్తుంటే ఫ్లాష్ లైట్ వెలిగీ, ఆరుతున్నట్లనిపించింది. ప్రతిసారీ ఆమె తన వంక చూస్తున్నట్టు స్పష్టమయింది కర్నల్ పాట్రిక్‌కి.

మన్నత్ ఇయ్యడం పూర్తి అయింది. ఏనుగు ముందుకి కదిలింది. దానితో పాటే ఊరేగింపు ముందుకు సాగిపోయింది.

ఒక్కళొక్కళ్ళే తిరిగి ఇళ్ళలోకి వెళ్తున్నారు. ఇక్కడ కర్నల్ పాట్రిక్, అక్కడ ఆమె అలాగే వుండిపోయింది.

ఇంచుమించు తన దేవిడీలోని వారందరూ లోనికి వెళ్ళిపోడంతో ఆమెకీ లోనికి వెళ్ళకతప్పలేదు. చివరి సారిగా మరొక్కసారి ముసుగు ఎత్తి పాట్రిక్ వంక చూసింది. వెనుదిరిగి వెళ్తూ వెళ్తూ తిరిగి మరోసారి తలతిప్పింది.

అప్రయత్నంగా, వీడ్కోలు చెప్తున్నట్లు చెయ్యి ఎత్తి ఊపాడు పాట్రిక్. సిగ్గుపడినట్లుంది. ఆమె పరుగున లోనికి పోయింది. ఆమె వెళ్ళిపోతుంటే తటిల్లత మాయమైనట్లే అనిపించింది.

తెలియని బరువు గుండెలో చోటుచేసుకుంది కర్నల్ పాట్రిక్‌కి. బరువుగా నిట్టూరుస్తూ వెనుదిరిగాడు.

రెసిడెన్సీకి తిరిగి వెళ్ళాడే గాని ఆమె ముగ్ధమోహన రూపం కర్నల్ పాట్రిక్ మనః ఫలకం మీదనుంచి చెరిగిపోలేదు. నిత్యమూ అతన్ని వెన్నాడుతూనే వుంది. ఆమె ఎవరా? ఎవరి కుమార్తె? ఆమె ఇల్లు ఆ దేవిడీయేనా?- అలా అనుకోటానికీ వీలులేదు. ఎందుకంటే అటువంటి ఊరేగింపులు చూడడానికి ఇరుగు పొరుగు వారు, బంధువులు, స్నేహితులు ఎందరెందరో బాగా కనిపిస్తుందని అటువంటి దేవిడీలలోకి, మేడల మీదికి రావడం పరిపాటే. తను కూడా ఆ విధంగా వచ్చి చందూలాల్ దేవిడీ నుంచి చూసిన వాడేగా. తన అంతస్థు గొప్పది కనుక చందూలాల్ దేవిడీకి రాగలిగాడు. అదే సామాన్యులైతే మామూలు దేవిడీలకి, మేడలకీ వెళ్తారు. అందువల్ల ఆమె ఖాయంగా ఆ దేవిడీకి చెందినదనే అనుకోడానికి వీలులేదు. పోనీ ఆమె గురించి విచారిద్దామన్న అదెలా సాధ్యం? అందులోనూ పర్దాను పాటించే మహమ్మదీయ కుటుంబాల స్త్రీ గురించి విచారణ చేయడం అసంభవం. కొరివితో తలగోక్కున్నట్లు అవుతుంది. పోనీ తన హోదాని బట్టి ఎవర్నైనా పంపి విచారించి రమ్మందామన్నా వారు వెళ్ళి ఏమని విచారిస్తారు? ఎవరు కావాలని చెప్తారు? ఊరు పేరూ తెలియని యువతిని గురించి ఏమి అడగగలరు? ఎందుకడుగుతున్నారంటే ఏమని చెప్పగలరు? ఇదేం జరిగే పనికాదు. అదొక మరచిపోలేని మధుర స్వప్నంగా భావించుకుంటూ వుండిపోయాడు కర్నల్ పాట్రిక్. రోజులు గడుస్తున్నా ఆమె ముద్ర మాత్రం అతని మనసునుంచి చెదిరిపోలేదు.

నెలరోజులు గడిచింది.

కర్నల్ పాట్రిక్‌కి అప్పుడప్పుడు సాయంత్రం పూట దగ్గరలోనే వున్న గాలిగూడ చమన్‌కి షికారుగా వెళ్తుండడం అలవాటు. "చమన్" అంటే తోట. ఒకప్పుడు

### బైటపడడం

*లత: ఆఫీసు పది గంటలకైతే మావారు ఎనిమిది గంటలకే బయలుదేరతారు అంది గొప్పగా.*
*సీత: అదేం కాదులే! కొంతమందికి ఇంట్లో నుంచి ఎప్పుడు బైటపడతామా అని వుంటుంది అంది తక్కున.*

### విడాకులు

*జడ్జి: మీవారు నిన్ను ఏమీ అనడం లేదంటున్నావు. అలాంటప్పుడు విడాకు లెందుకు కోరుకుంటావ్?*
*లత: నేనంటే తాను పడడం లేదు సార్ అంది.*

—పాటిబండ్ల శ్రీమన్నారాయణ (అద్దంకి)









అక్కడ పెద్ద తోట వుండేది. ఇప్పుడు అక్కడ తోట కాదు కదా కనీసం గడ్డిపరక కూడా కనిపించదు. అయినా "గౌలీగూడా చమన్" అన్న పేరు అలాగే వుండి పోయింది.

చమన్‌లో ఒక భాగంలో "గుల్‌బాగ్" వుంది. "గుల్" పుష్పం. "బాగ్" అంటే చిన్నతోట. అక్కడకన్నీ మంచి మంచి పూల మొక్కలు వుంటుం డిన కారణంగా ఆ పేరే వచ్చింది.

కర్క్ పాట్రిక్‌కి పూలంటే చాలా ఇష్టం. అందువల్ల చమన్‌కి వెళ్ళినప్పుడు గుల్‌బాగ్‌లో ఎక్కువ సేపు గడుపుతుండేవాడు. తానున్న రెసిడెన్సీలో పూల తోటల కేమీ కొదవలేదు. కాని దేని అందం దానిది. పైగా బయటికి వస్తే సామాన్య ప్రజలతో సన్నిహితత్వం పెరుగుతుంది. అందువల్ల గౌలిగూడా చమన్‌కి వెళ్తుం డేవాడు అప్పుడప్పుడు.

ఆ రోజు సాయంత్రం చమన్‌కి వెళ్ళాడు కర్క్ పాట్రిక్. కొంచెం సేపు పచార్లు చేశాక గుల్‌బాగ్‌లోకి వెళ్ళాడు. దూరంగా ఎవరో నలుగురు పర్దానిషీన్ స్త్రీలు కూర్చుని మాట్లాడుకుంటున్నారు. వాళ్ళున్న వైపు వెళ్ళడం మర్యాద కాదని రెండో వైపు వెళ్ళి ఒక చెట్టు క్రింద బల్లమీద కూర్చున్నాడు. తోటలో జన సంచారం బాగా తక్కువగా వుంది.

కొంచెం సేపటికి ఎవరో ఒక స్త్రీ ఆ నలుగురి నుంచి బయటికి వచ్చి కర్క్ పాట్రిక్‌కి కొంచెం దూరం నుంచి వెళ్ళి వెనకగా వున్న ఒక చెట్టుక్రింద నిలబడింది.

ఆసక్తికొద్దీ అప్రయత్నంగా తల అటు ఎత్తి చూశాడు పాట్రిక్. ఆశ్చర్యం. ఆనాడు చూసిన మనోహర రూపమే అది. పూదోటలో నిలబడిన వనదేవతలాగా వుంది. ఆమె అక్కడ నుంచి తనవంకే చూస్తున్నట్టు గమనించాడు. అప్రయత్నంగాలేచి ఆమె వైపు వెళ్ళి చెట్టుకి ఆవలవైపు నిలబడ్డాడు పాట్రిక్. అక్కడ నుంచి అతను ఆమెతో వచ్చినవాళ్ళకి కనిపించడు. ఆమె మాత్రం కనిపిస్తుంది.

అతను వస్తుంటే భయంతో వణికింది. అంతలో తేరుకుంది. అతను వున్నవైపు తిరిగి ముసుగులోంచి చూడసాగింది.

ఆమెని చూడగానే కర్క్ పాట్రిక్ నోటంట ఉర్దూ కవిత వెలువడింది.

గులే నాదాన్
లుటేగయి మేరా మన్
హోగయా మేరా బదన్
హోగయా మై కుర్బాన్

అంటే-

"ఓ అమాయక పుష్పమా
నా మనసు దొంగిలింపబడింది
నా శరీరం తప్పిపోయింది
నేను అర్పితమైపోయాను" అని.

మహమ్మదీయులకి సాధారణంగా కవిత్వం అంటే ప్రాణంగా వుంటుంది. మంచి కవితలు వింటె చెవి కోసుకుంటారు. అందుకే వారి ముషాయిరా (కవి సమ్మేళనాలు)లకు వచ్చినంత మంది జనం ఇతర భాషా కవి సమ్మేళనాలకు రారు.

అతని కవిత వినగానే ఆమె "సుబానల్లా" అని ప్రశంసాపూర్వకంగా అని తన తొందరపాటుకి నాలుక కరచుకుంది.

"ఆప్... ఆప్..." అంటూ తడబడసాగింది.

"నేను బ్రిటిష్ రెసిడెంట్‌ని. నా పేరు కర్క్ పాట్రిక్" అన్నాడు.

"హాయ్ అల్లా" అని కంగారుపడి "సలాం అలేకుం" అని వంగి సలాం చేసింది.

"భయపడవద్దు. ఇక్కడికి నేను వచ్చింది కర్క్ పాట్రిక్‌గా. బ్రిటిష్ రెసిడెంట్‌గా కాదు. ఆ రోజు మిమ్మల్ని మొహరం ఊరేగింపు దగ్గర చూశాను"

"అవును నేనూ చూశాను. మీకు ఉర్దూ కవిత్వం వచ్చా?"

"ఆ... ఏదో కొద్దిగా"

"తమాషాగా వుందే. మీరు ఆంగ్లేయులు. ఉర్దూ రావడమే కాకుండా అందులో కలిత్వం కూడా చెప్తు న్నారు."

"మామూలుగా చెప్పను. మిమ్మల్ని చూడగానే అప్రయత్నంగా వచ్చింది"

సిగ్గుతో ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి. ముసుగు లోంచి ఆ వెలుగు కనిపిస్తోంది

కర్క్ పాట్రిక్‌లో తిరిగి కవిత్వం పెల్లుబికింది.
ఆగయా చాంద్ ఆస్మాన్‌సే నీచే
ఛుప్‌గయా ఘూంఘట్ కే పీఛే

అంటే- "చంద్రుదు ఆకాశం నుంచి క్రిందికి దిగి వచ్చాడు
మేలి ముసుగు మాటున దాగుకొని వున్నాడు" అని.

సిగ్గుతో ఆమె ముదుచుకుపోయింది. అతని భావం అర్థం చేసుకుని ముసుగును తొలగించింది.

ఆ మేలిమి బంగారు మెలలో దిగివచ్చిన దేవతలా మెరిసిపోతోంది. ఆమె చాయను తెలుపు అనడానికీ వీలులేదు. బంగారు వన్నె అనడానికీ రాదు. మరగకాచిన పాలమీగడ అనడానికీ వీలులేదు. ఈ అందాలన్నీ కలిపిన దేదో అది. మెరుస్తున్న విశాల నయనాలు, తెల్లని తీరైన పలువరుస, సన్నని నిటారు ముక్కు, పల్చని ఎర్రని పెదవులు. నల్లని తీరైన కనుబొమలు, నల్లని ముంగు

## క్లవర్ బోయ్

*కరెంటు పోయినప్పుడు తండ్రిని ప్రశ్నించాడు కొడుకు.*

*"నాన్నా మీరు చీకట్లో కూడా వ్రాయగలరా?"*

*"ఆ వ్రాయగలను"*

*"అయితే ఈ ప్రోగ్రెస్ కార్డుపై సంతకం పెట్టండి"*

*—బి.అనంత పద్మనాభరావు (హైదరాబాద్)*

రులు- భావ కవులు కోరుకునే సౌందర్య లక్షణాలన్నీ ఆమెలో మూర్తీభవించి వున్నాయి.

"మీ పేరు?" అడిగాడు పాట్రిక్.

"మెహరున్నీసా. జాగీర్దార్ అబుల్‌హసన్ కుమార్తెని. ఆ రోజు మీరు నన్ను చూసిన దేవిడీ మాదే" అంది ఆమె.

"ఇక్కడికెందుకొచ్చారు?"

"స్నేహితులతో నవాన్‌కి వచ్చాను. మిమ్మల్ని చూశాను. "ఇక్కడేదో వింత పూవు వుంది కోసుకొచ్చి చూపుతాను" అని వాళ్ళని మభ్యపెట్టి ఇటు వచ్చాను. ముస్లిం స్త్రీ ఇలా రావడం మామూలుగా జరగదు. కాని నేను తెలియకుండానే వచ్చేశాను" అంది మెహరున్నీసా.

మెహరున్నీసా రావడం ఆలస్యం అయ్యేసరికి ఆమె కోసం స్నేహితులు వెతకసాగారు. అది చూసి ఆమె కంగారుగా "వాళ్ళొస్తున్నారు. నేను వస్తాను" అంటూ వెళ్ళబోయింది.

ఆమెని ఓదార్చి "అసలు ఏం జరిగింది?" అని అడిగాడు పాట్రిక్.

"సాబ్ మా నాన్న నన్నో ముసలి జాగీర్దార్‌కి ఇచ్చి పెళ్ళి చేయడానికి నిశ్చయించాడు. ఎల్లుండే పెళ్ళి. ఇది నాకిష్టంలేదు. అందుకే తెగించి వచ్చాను. మిమ్మల్ని నేను మనస్ఫూర్తిగా ప్రేమించాను. పెళ్ళాడితే మిమ్మల్నే. లేదా కన్యగా వుండిపోగలను కాని ఒక ముస్లిం స్త్రీకి అది అసాధ్యం. అందువల్ల మీరు కాదంటే ప్రాణం తీసుకోడం తప్ప గత్యంతరం లేదు" అంటూ ధైర్యంగా చెప్పింది. అన్నిటికీ తెగించడంతో ఆ ధైర్యం వచ్చింది.

"కాని మన పెళ్ళి ఎలా సాధ్యం? నేను బ్రిటిష్ వాడిని క్రైస్తవుడిని."

"నాకు ఫర్వాలేదు. మీకు ఇబ్బంది వుంటే చెప్పండి" అంది ఆమె స్థిర చిత్తంతో.

"సరే. ఈ రాత్రికి ఇక్కడే విశ్రాంతి తీసుకో. రేపు నిజాం నవాబుతో మాట్లాడి ఫైసల్ చేస్తాను" అన్నాడు







"మళ్ళీ ఎప్పుడు కలుస్తారు?" అన్నాడు పాట్రిక్.

"ఏమో మళ్ళీ ఇలాగే"

"పోనీ ఓసారి రెసిడెన్సీకి రండి"

"అమ్మో... అక్కడికే. సర్లేండి- అవసరమైనప్పుడు తప్పక వస్తాను" అంటూ సెలవు తీసుకుని చకచక వెళ్ళిపోయింది మెహరున్నీసా.

కర్క్ పాట్రిక్ మెహరున్నీసా కుటుంబం గురించి వాకబు చేశాడు. జాగీర్‌దార్ అబుల్‌హసన్ ఒకప్పుడు బాగా బతికినవాడు. ఇప్పుడు పూర్తిగా చితికిపోయాడు. "మింగ మెతుకు లేకపోయినా మీసాలకు సంపెంగ నూనె" అన్నట్లు చిరుగుల చొక్కా మీద చిరగని షేర్వాని వేసుకుంటూ లేని గొప్పలు పోతుంటాడు. మిగిలిన పిల్లలకి పెళ్ళిళ్ళు చేశాడు కాని మెహరున్నీసా మిగిలి వుంది. ఆ అందాల బొమ్మని ఏ గొప్ప జాగీర్దార్ కొడుక్కో ఇవ్వాలని ఆశ. కాని సంపదపోయిన ఇతనితో సంబంధానికి వాళ్ళెవరూ సిద్ధంగా లేరు. అలాగని సామాన్యులకియ్యడానికి అతని మనసు ఒప్పదు. ఈ పరిస్థితులలో ఇరవైయ్యేళ్ళు దాటినా మెహరున్నీసాకి పెళ్ళికాలేదు. ఆమె సంగతి విని బాధపడ్డాడు కర్క్ పాట్రిక్.

ఆ తర్వాత తిరిగి రెండు మూడుసార్లు చమన్‌లోనే కలుసుకున్నారు కర్క్ పాట్రిక్, మెహరున్నీసాలు. నలుగురూ తిరిగే చోట ఒక ముస్లిం స్త్రీ, అందులోనూ వయసులో వున్న పిల్ల పరాయి మగవానితో మాట్లాడడం చాలా కష్టం. అందువల్ల బెదురు బెదురుగా నాలుగు మాటలు మాట్లాడుకుని విడిపోతుండేవారు.

మెహరున్నీసా పట్ల తనకున్న భావమేమిటో పాట్రిక్‌కు అర్థం కాలేదు. అది ప్రేమా- స్నేహమా? ఏమో! అది ప్రేమే అయితే ఫలించదని తెలుసు. ఫలించదని తెలిసి ప్రేమించడం తెలివితక్కువ. అది ఏదైనా తనకి తెలియకుండానే ఆకర్షితుడు అవుతున్నాడు. ఆమెతో జీవితాంతం స్నేహమున్నా చాలు అనుకునే వాడు.

అక్కడ మెహరున్నీసా పరిస్థితి కూడా అదే.

ఆ రోజు కృష్ణపక్షం ముదిరిందేమో, కటిక చీకటిగా వుంది.

కర్క్ పాట్రిక్ తన గదిలో నిద్రపోతున్నాడు. సమయం పన్నెండు కావస్తోంది.

వాచ్‌మన్ వచ్చి కర్క్ పాట్రిక్‌ను నిద్రలేపాడు. "ఆనరబుల్ సర్... ఎవరో ముస్లిం స్త్రీ మిమ్మల్ని అర్జంటుగా కలుసుకోవాలని వచ్చింది. ఇప్పుడు వీలు లేదు, సార్ నిద్రపోతున్నారని చెప్పినా వినలేదు. చాలా అవసరమని, రాచకార్యమనీ చెప్తోంది" అని చెప్పాడు వాచ్‌మన్.

వెంటనే ఆమెని హాలులో ప్రవేశపెట్టమని చెప్పి బట్టలు మార్చుకోసాగాడు పాట్రిక్.

ఆ స్త్రీని హాలులో కూర్చుండబెట్టి వెళ్ళిపోయాడు వాచ్‌మన్.

ఆ వచ్చింది మెహరున్నీసా. పాట్రిక్‌ని చూడగానే "సాబ్ మీరే నన్ను రక్షించాలి" అంటూ ఏడవసాగింది.

కర్క్ పాట్రిక్.

మర్నాడు తను వస్తున్న విషయం కబురుచేసి నైజాం నవాబ్ మీర్ మహబూబ్ అలీఖాన్ దగ్గరికి వెళ్ళాడు. జరిగింది చెప్పి ఏమి చెయ్యాలని సలహా అడిగాడు.

నవాబు ధర్మ సంకటంలో పడ్డాడు. "మీరు కూడా ఆమెని ప్రేమిస్తున్నారా?" అని అడిగాడు.

"అవును పైగా నేను పెళ్ళాడకపోతే ప్రాణం తీసుకుంటుంది" అన్నాడు పాట్రిక్.

నిజాం కొంచెం ఆలోచించి "అయితే ఒక్కటే మార్గం. మీరు ముస్లింగా మారితే జాగీర్‌దార్ అబుల్ హసన్‌ని ఒప్పించి మీ వివాహం జరిపిస్తాను" అన్నాడు.

అందుకు సంతోషంగా ఒప్పుకున్నాడు. కర్క్ పాట్రిక్.

త్వరలోనే శాస్త్రోక్తంగా కర్క్ పాట్రిక్‌ను మహమ్మదీయునిగా మార్పించాడు నవాబ్. ఆ తర్వాత అన్న మాట ప్రకారం మెహరున్నీసాకి, కర్క్ పాట్రిక్‌కి పెళ్ళి జరిపించాడు.

రోజులు ఎంతో ఆనందంగా గడిచిపోతున్నాయి ఆ దంపతులకు.

ఏడాది గడిచేసరికి పండంటి పిల్లవాడు పుట్టాడు వాళ్ళకి.

ఆ రోజుల్లో లార్డ్ బెంటింక్ వైస్రాయ్ బ్రిటిష్ రాజప్రతినిధిగా వుండేవాడు. భారత రాజధాని కలకత్తాలో వుండేది.

కర్క్ ప్యాట్రిక్ మహమ్మదీయ మతం పుచ్చుకుని ముస్లిం స్త్రీని వివాహమాడిన విషయం, వారికి పిల్లవాడు కూడా పుట్టిన విషయం బెంటింక్‌కి ఆలస్యంగా తెలిసింది. ఒక ఆంగ్లేయ ఉన్నతాధికారి తనకి తెలియబర్చకుండా ఆ విధంగా చేయడంతో అగ్గిబుగ్గయిపోయాడు. నిజాం నవాబు తనకి మాటమాత్రం చెప్పకుండా ఇందుకు సారథ్యం వహించడం మరీ కోపం కలిగించింది. వారిద్దరికీ సంజాయిషీ అడుగుతూ తాఖీదులు పంపించాడు. తాను మనస్ఫూర్తిగా ప్రేమించిన స్త్రీని వివాహమాడడంలో తప్పులేదని జవాబిచ్చాడు కర్క్ ప్యాట్రిక్. బ్రిటిష్ రెసిడెంట్ వంటి ఉన్నతాధికారి కోరికను కాదనలేకపోయానని చెప్పుకున్నాడు నవాబ్.

వారి సమాధానాలు బెంటింక్ కేమీ నచ్చలేదు. బెంగాల్‌లో తిరుగుబాటు జరుగుతోందనీ, దానిని అణచడంలో సహాయపడడానికి రావలసిందిగా ప్యాట్రిక్‌కి ఆదేశాలు పంపించాడు.

విధిలేక బెంగాల్ వెళ్ళాడు కర్క్ ప్యాట్రిక్. అక్కడ పథకం ప్రకారం అతన్ని హత్య చేయించి, యుద్ధంలో చనిపోయినట్టుగా ప్రకటించి నవాబుకి ఆ వార్త పంపించాడు.

పిడుగులాంటి ఆ వార్త విని కుప్పకూలిపోయింది మెహరున్నీసా. అనాథలైపోయిన ఆ తల్లీ పిల్లలకు నవాబ్ తన వద్ద ఆశ్రయం కల్పించాడు.

కొన్నాళ్ళ తర్వాత లార్డ్ బెంటింక్ నుంచి నిజాం నవాబుకు మరో లేఖ వచ్చింది. "బ్రిటిష్ జాతీయుడైన కర్క్ ప్యాట్రిక్‌ను వివాహం చేసుకున్న కారణంగా మెహరున్నీసా, ఆమె పుత్రుడు బ్రిటిష్ జాతీయులవుతారు. కర్క్ ప్యాట్రిక్ చనిపోయాడు కనుక అతని కుటుంబాన్ని అతని స్వదేశమైన బ్రిటన్‌కి పంపే బాధ్యత మాకుంది. కనుక వారిని బ్రిటన్ పంపవలసింది. ఇందుకుగాను హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెన్సీలోని ఒక ఉన్నతోద్యోగి వారిని తీసుకుని బొంబాయి వెళ్ళి అక్కడ ఓడ ఎక్కిస్తాడు. అక్కడ నుంచి మా సిబ్బంది ఇంగ్లండ్ చేరుస్తారు" అని అందులో వుంది.

అయిష్టంగా మెహరున్నీసాని, ఆమె కుమారుణ్ణి నవాబు బ్రిటిష్ అధికారికి అప్పజెప్పాడు. అసలే తన మీద కోపంగా వున్న బెంటింక్ ఇప్పుడు తను పంపకపోతే తన రాజ్యాన్నే ఊడలాక్కోగలడని భయపడ్డాడు ఆయన.

బ్రిటిష్ ఉద్యోగి వారిద్దరినీ బొంబాయి తీసుకువెళ్ళాడు.

ఆ తర్వాత వారిద్దరూ ఏమైందీ ఎవరికీ తెలియదు. అసలు వాళ్ళు ఇంగ్లండ్ వెళ్ళిందీ, లేనిదీ కూడా తెలియదు. అప్పటి జనం అనుకున్నదాని ప్రకారం ఓడ భారత తీరం వదలగానే ఆవేదన పట్టలేక గుండె పగిలి చనిపోయిందట మెహరున్నీసా. ప్రయాణంలో ఆ శిశువు కూడా మరణించాడట. మరి కొందరన్నదాని ప్రకారం ఆమె ఓడ వెళ్తుంటే కొడుకుతో సహా సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకుందని, ఇంకొందరు చెప్పేదాని ప్రకారం లార్డ్ బెంటింక్ పథకం ప్రకారం వారిద్దరినీ మార్గమధ్యంలో చంపించి సముద్రంలో తోయించాడని.

నిజం మాత్రం ఎవ్వరికీ తెలియదు. ఎప్పటికీ తెలియదు.

ఇది చరిత్ర చెప్పని విషాద ప్రేమ గాథ. ●

## తీర్పు

నవమాసాలు మోసి
నిన్ను
కన్నందుకూ...

ఏడడుగులు కలిసి
నీతో
నడిచినందుకూ...

కట్నం
కోరడాని—
ఝుళిపించవలసిందే!

అప్పుడే—
ఆ మోతకు విలువ
ఈ నడకకు వెల!

—ఎల్. భూదేశ్వర రావ్



చిత్రం: యస్. కాత్యాయని.

## చెలి నీ సోగకన్నులు...

"నా చెలి కన్నులు ఇంద్ర నీలా" అన్నాడొక కవి
"నా లలన నయనములు మీను" అన్నాడింకొకడు
నే నెలా వివరించను సఖీ ఈ పిచ్చి కవులకు
ఈ ఇలలో నీ కనులకు సరిసాటి లేదని?

నీ సోగ కనుల చందాలు వర్ణనాతీతాలు
తెల్లని ఆ కన్నులు క్షీరసాగర తరంగాలు
నల్లని ఆ కనుగ్రుడ్డులలో వెన్నెల ఆనవాలు
నీ చక్షువుల తళుకులు హరి సకలాభరణాలు
చల్లని ఆ దృక్కులు ప్రసరించే ప్రణయ కిరణాలు
అల్లరి కృష్ణుని మురళి వెదజల్లే ప్రేమ కవనాలు
నీ అరమోడ్పు కన్నుల సోయగం శేషుని పడగను బోలు

హరి నాభి నుండి అవతరించె
విరించి పురాణాల ప్రకారం, అజ్ఞానాన
పరితపించే నన్నావరించె
పరిపక్వ జ్ఞాన ప్రత్యూషలు నీ చూపుల పుణ్యాన

ధన్యుడ సఖీ నీ సుందర నయనాలకు
ధన్యుడ చెలీ నీ సుస్మిత విశాలాక్షులకు
అన్యులెరుగని వేదాంతాలు నేర్పిన నీ కన్నుల
విన్యాసానికి భవదీయుడు నెల్లకాలములు

—తెన్నేటి మీనలోచని